సాక్షి
వికారాబాద్
బుధవారం, 16, ఆగస్టు, 2023



‘ఆద్యంతం ఉత్కంఠ

బీఆర్‌ఎస్ అసెంబ్లీ టికెట్ల జాబితా మరో రెండు రోజుల్లో వెలువడనున్న నేపథ్యంలో తాండూరు టికెట్‌పై నేతల్లో ఉత్కంఠ నెలకొంది. 8లో▸

సంక్షేమ ప్రభుత్వం



క్రీడలు-యువజన విభాగం స్టాల్‌ను పరిశీలిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ సునితారెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డి తదితరులు

అన్ని వర్గాలకు సమ న్యాయం

- మిషన్ భగీరథతో ఇంటింటికీ తాగునీరు
- చిత్తశుద్ధితో రైతు రుణమాఫీ
- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్
- కలెక్టరేట్‌లో ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవం
- 236 మందికి ఉత్తమ సేవా అవార్డులు



జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేస్తున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్, చిత్రంలో ఎమ్మెల్యేలు మహేశ్‌రెడ్డి, ఆనంద్, కలెక్టర్ నారాయణరెడ్డి, ఎస్పీ కోటిరెడ్డి

వికారాబాద్:అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.వినోద్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై పతాకావిష్కరణ చేశారు. అనంతరం కలెక్టర్ నారాయణరెడ్డి,ఎస్పీ కోటిరెడ్డితో కలిసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ జిల్లాలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు.రైతుబంధు, రైతుబీమా, రైతు రుణమాఫీ, దళితబంధు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, గొర్రెల పంపిణీ, ఆసరా పింఛన్లు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, డబుల్ బెడ్‌రూం ఇళ్లు, కంటి వెలుగు కార్యక్రమం తదితర పథకాలు అమలు చేస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.

దేశానికే ఆదర్శం

తెలంగాణలో అమలవుతున్న రైతు సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని వినోద్‌కుమార్ అన్నారు. రైతుబంధు పథకం కింద జిల్లాలోని 24,6200 మంది అన్నదాతల బ్యాంక్ ఖాతాల్లో రూ. 2882.62 కోట్లు జమ చేసినట్లు తెలిపారు. రైతు బీమా ద్వారా 4,640 మందికి రూ. 232 కోట్లు అందజేసిందని వివరించారు. 38,438 మంది అన్నదాతలకు రూ. 213.30కోట్ల రుణమాఫీ జరిగిందన్నారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర కల్పించామని తెలిపారు. మొదటి విడతలో రూ.93 కోట్ల వ్యయంతో 10,477 మందికి గొర్రెలు పంపిణీ, రెండో విడతలో 200 యూనిట్లు పంపిణీ చేసినట్లు వినోద్‌కుమార్ పేర్కొన్నారు.

విద్యా, వైద్య సేవల్లో ముందడుగు

ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో పేదలకు విద్యా, వైద్యం మరింత చేరువయ్యాయని తెలిపారు. జిల్లాలో 42,663 మందికి కేసీఆర్ కిట్లు అందించామన్నారు. కంటి వెలుగు పథకం ద్వారా 3,88,227 మందికి పరీక్షలు నిర్వహించి, 88,552 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశామన్నారు. తాండూరు, వికారాబాద్ పట్టణాల్లో డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. రూ. 235 కోట్లతో మెడికల్ కళాశాల, నూతనంగా డయాగ్నస్టిక్ సెంటర్, ఆయుస్ ఆస్పత్రులను ఏర్పాటు చేసుకున్నామని వివరించారు. తాండూరులో నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేశామన్నారు. కేజీ టూ పీజీ విద్యలో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు 33 గురుకులాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటిలో 15,941 మంది విద్యార్థులకు అవకాశం లభించిందన్నారు. మన ఊరు - మన బడి కార్యక్రమంతో పాఠశాలల రూపు రేఖలు మారాయన్నారు.

అనేక రంగాల్లో అభివృద్ధి

పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాలతో ఎన్నో రకాల మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయని వినోద్‌కుమార్ అన్నారు. మిషన్ భగీరథలో భాగంగా జిల్లాలో 2,598 కిలో మీటర్ల పైపులైన్, రూ. 490 కోట్లతో 880 వాటర్ ట్యాంకులు నిర్మించడంతో పాటు 2,03,688 నల్లా కనెక్షన్లు ఇచ్చామన్నారు. మహిళలకు స్త్రీనిధి రుణాలు, ఆసరా, వృద్ధాప్య పింఛన్లు ఇస్తున్నట్లు చెప్పారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

వేడుకల్లో భాగంగా ఆయా పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యా, ఆరోగ్య, అటవీ, గ్రామీణాభివృద్ధి, ఎస్సీ కార్పొరేషన్, మిషన్ భగీరథ, వ్యవసాయ, అగ్నిమాపక శాఖల శకటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జిల్లా వ్యాప్తంగా ఉత్తమ సేవలందించిన 236 మంది అధికారులు, ఉద్యోగులకు అవార్డులు అందజేశారు. జిల్లా వ్యాప్తంగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ సునితారెడ్డి, ఎమ్మెల్యేలు ఆనంద్, మహేశ్‌రెడ్డి, యాదయ్య, జెడ్పీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, అడిషనల్ కలెక్టర్లు రాహుల్‌శర్మ, లింగ్యానాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల, జిల్లా, డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.



తాండూరు టౌన్: మున్సిపల్ కార్యాలయ వేడుకల్లో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, చైర్‌పర్సన్ స్వప్న తదితరులు



కొడంగల్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్య్ర దినోత్సవంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి తదితరులు



మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతులకు వీల్ చైర్స్ అందజేస్తున్న అతిథులు

న్యూస్‌రీల్

రేవంత్ వ్యాఖ్యలు సరికావు

జిల్లా పోలీస్ ప్రెసిడెంట్ అశోక్

అనంతగిరి: ఇటీవల పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పోలీసు అధికారుల మనోభావాలు దెబ్బ తీసే విధంగా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు జిల్లా పోలీస్ ప్రెసిడెంట్ అశోక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని తెలిపారు. ఇకపై ఎవరైనా పోలీసు శాఖపై ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ఉపేక్షించేది లేదన్నారు. తెలంగాణ పోలీసులకు దేశంలో అత్యున్నత గుర్తింపు ఉందని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు పోలీసుల మనోధైర్యాన్ని దెబ్బ తీసేలా ఉన్నాయని, ఆయన మాటలను జిల్లా పోలీసు అధికారుల సంఘం తరఫున తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.

రైల్వే ఉద్యోగుల రక్తదానం



అనంతగిరి: స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వికారాబాద్ రైల్వే కమిటీ హాల్‌లో మంగళవారం పలువురు ఉద్యోగులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రక్తదానం మహా దానమన్నారు. రక్తదానంపై ఎలాంటి అపోహలు వద్దన్నారు.

నేటి నుంచి కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం

తుర్కయంజాల్: జిల్లాలో ఈ నెల 16 (బుధవారం) నుంచి 31వ తేదీ వరకు కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించి తగిన చికిత్సలు అందించే కార్యక్రమం చేపట్టనున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. వెంకటేశ్వర రావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆశ, ఆరోగ్య కార్యకర్తలు ప్రతి ఇంటికీ తిరిగి ఎవరికైనా స్పర్శ లేని రాగి రంగు మచ్చలు ఉన్నట్‌లైతే, వారిని గుర్తించి దగ్గరలోని వైద్యాధికారి వద్దకు తీసుకెళ్లి చికిత్స చేయించాలని సూచించారు. జిల్లా కుష్టు నిర్మూలన అధికారి డా. అరుణ మాట్లాడుతూ.. వ్యాధి గ్రస్తులను గుర్తించి చికిత్స అందించడంతో పాటు, రిహాబిలిటేషన్‌కు తరలించనున్నట్లు తెలిపారు. లక్షణాలు కనిపించిన ప్రతి ఒక్కరూ సకాలంలో చికిత్స తీసుకుంటే సులువుగా బయట పడొచ్చన్నారు.

నేడు ఫార్మాసిటీ భూ బాధితులకు పట్టాల పంపిణీ

యాచారం: ఫార్మాసిటీకి భూములిచ్చిన పలు గ్రామాలకు చెందిన పట్టా భూముల రైతులకు బుధవారం ఇళ్ల స్థలాల పట్టా సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయా గ్రామాలకు చెందిన 421 మంది భూ బాధితులకు ఇళ్ల స్థలాల సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు తెలిపారు. మండల కేంద్రంలోని సాయి శరణం ఫంక్షన్ హాల్‌లో ఉదయం 11 గంటలకు స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి చేతుల మీదుగా పట్టా సర్టిఫికెట్ల పంపిణీ ఉంటుందన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలి

సంఘం జిల్లా అధ్యక్షుడు చందర్ సింగ్



సమావేశమైన మున్సిపల్ కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు

వికారాబాద్ అర్బన్: మున్సిపాలిటీల్లో పనిచేసే కాంట్రాక్టు అండ్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని మున్సిపల్ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు చందర్ సింగ్ డిమాండ్ చేశారు. మంగళవారం వారు పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో మున్సిపల్ వర్కర్ల జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చందర్‌సింగ్ మాట్లాడుతూ.. ఏళ్ల నుంచి చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నా తెలంగాణ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సీఎం కేసీఆర్ స్పందించి మున్సిపాలిటీల్లో పనిచేసే తమను రెగ్యులరైజ్ చేయాలని కోరారు.

ప్రకృతి కన్నెర్ర



పక్క ఫొటోలో ఉన్న యువ రైతు దోమ మండలం పాలేపల్లికి చెందిన శ్రీనివాస్‌గౌడ్. తనకు ఉన్న రెండు ఎకరాలతో పాటు మరో మూడు ఎకరాలను కౌలుకు తీసుకుని ప్రస్తుత సీజన్‌లో పత్తి, మొక్కజొన్న పంటలు సాగు చేశాడు. 20 రోజులుగా వర్షాలు పడకపోవడంతో మొక్కజొన్న పంట ఎండిపోయింది. పత్తి పంట కూడా అదే పరిస్థితిలో ఉంది. పక్క రైతుకు డబ్బు ఇచ్చి పత్తి పంటకు నీరందిస్తున్నాడు.

- వేసవిని తలపిస్తున్న వానాకాలం
- సాగుపై తీవ్ర ప్రభావం
- గత నెలలో ఎడతెరపి లేని వర్షాలు
- 20 రోజులుగా ముఖం చాటేసిన వరుణుడు
- ఎండుతున్న పంటలు
- ఆందోళనలో అన్నదాతలు



దోమ గ్రామంలో ఎండుతున్న మొక్కజొన్న పంట

పరిగి: రైతన్నపై ప్రకృతి కన్నెరజేసింది. గత నెలలో 15రోజుల పాటు ఎడతెరపి లేకుండా వర్షాలు కురవడంతో విత్తనం వేసిన చాలా మంది రైతులు నష్టపోయారు.. ప్రస్తుతం వరుణుడు ముఖం చాటేయడం, ఎండల తీవ్రత పెరగడంతో పంటలు వాడిపోతున్నాయి. దీంతో రైతులు దిగాలు చెందుతున్నారు. జిల్లాలో వ్యవసాయంపై ఆధారపడి జీవించే కుటుంబాలే అధికం. ప్రస్తుత వానాకాలం సీజన్‌లో రైతులు 5.80లక్షల ఎకరాల్లో వివిధ పంటలను సాగు చేశారు. జూన్ మాసంలో వర్షాలు ఆలస్యం కావడం.. కురిసిన చిన్నపాటి వర్షాలకు రైతులు మెట్ట పొలాల్లో మొక్కజొన్న, పత్తి, కంది, బెబ్బర, జొన్న, పెసరు వంటి పంటలను సాగు చేశారు. గత నెలలో ఎడతెరపి లేని వర్షాలతో కొన్ని పంటలు దెబ్బతిన్నాయి. మిగిలిన పంటలు బాగా ఉండడంతో రైతుల్లో కొంత ఆశ నెలకొంది. అయితే 20 రోజులకు పైగా చినుకు జాడ లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయి. వర్షాల కోసం రైతులు రోజూ ఆకాశం వైపు చూడాల్సి వస్తోంది. మరో వారం రోజులపాటు వర్షాలు పడకుంటే పంట మొత్తం కోల్పోవాల్సి ఉంటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

20రోజుల నుంచి వర్షాలు లేకపోవడంతో రైతులు పంటలను కాపాడుకునేందుకు అవస్థలు పడుతున్నారు. పూత దశకు వచ్చిన పంట కళ్ల ముందే ఎండిపోతుంటే రైతన్న ఆందోళన చెందుతున్నాడు. నీటి వసతి ఉన్న కొంత మంది రైతులు పంటలను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. మరి కొంత మంది రైతులు పక్క పొలాల వారిని ఆశ్రయించి, లేదా కొంత సొమ్ము చెల్లించి పంటలను కాపాడుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇలా చేయడం ద్వారా సాగు ఖర్చు పెరుగుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఎండుతున్న మొక్కజొన్న పంట

నేను నాలుగు ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేశా.మొక్కలు ఏపుగా పెరిగాయి.దాదాపు నెల రోజులుగా వర్షాలు లేకపోవడంతో పంట ఎండిపోతోంది. మరో వారం వర్షాలు పడకుంటే వంట వదులుకోవాల్సిందే. పెట్టుబడి కూడా రాని పరిస్థితి నెలకొంది. - మహేశ్, రైతు, దోమ


పరిహారం చెల్లించాలి

ఎడతెరపి లేని వర్షాలకు సగం పంట దెబ్బతింది. ఎండలకు ఉన్న పంట కూడా ఎండిపోతోంది. పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. ప్రభుత్వం పరిహారం చెల్లించి ఆదుకోవాలి. లేకుంటే అన్ని విధాలా నష్టపోతాం. - రవికాంత్‌రెడ్డి, రైతు, సుల్తాన్‌పూర్

చీమల్‌దరి బాటలో..

- చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి
- బీఎస్‌ఎన్‌ఎల్‌తో వ్యాపార ఒప్పందం కుదుర్చుకున్న జీపీగా పేరు
- సర్పంచ్ నర్సింహారెడ్డి, వార్డు సభ్యులకు ప్రత్యేక అభినందనలు

మోమిన్‌పేట: సుపరిపాలనలో జాతీయ స్థాయి ఉత్తమ పంచాయతీగా ఎంపికై అవార్డు తీసుకున్న చీమల్‌దరి గ్రామ బాటలో నడుద్దామని, ఆ గ్రామాన్ని ప్రతి పంచాయతీ ఆదర్శంగా తీసుకోవాలని చేవెళ్ల ఎంపీ, కేంద్ర సమాచార - సాంకేతిక శాఖ పార్లమెంటరీ స్థాయి సంఘం సభ్యుడు గడ్డం రంజిత్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం గ్రామంలో బీఎస్‌ఎన్‌ఎల్ ఉచిత వైఫై సేవలను ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, బీఎస్‌ఎన్‌ఎల్ తెలంగాణ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజరు చాగంటి శ్రీనివాస్‌లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. ఈ పంచాయతీ సొంత నిధులు రూ.30 లక్షలు వెచ్చించి సెల్ టవర్‌ను ఏర్పాటు చేసుకొని బీఎస్‌ఎన్‌ఎల్ సంస్థతో వ్యాపార ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు.దేశంలోనే ఈ తరహా ఒప్పందం చేసుకున్న ఏకైక గ్రామంగా చీమల్‌దరి నిలిచిందన్నారు. గ్రామంలో నెట్ కనెక్షన్ల ద్వారా వచ్చే ఆదాయంలో పంచాయతీకి 50శాతం సమకూరుతుందని తెలిపారు. బీఎస్‌ఎన్‌ఎల్ నెట్ ద్వారా 350పైగా టీవీ చానళ్లను ఉల్కా టీవీతో కలిసి ప్రసారం చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఈ తరహా ఒప్పందం చేసుకున్న గ్రామంగా చీమల్‌దరి నిలిచిందన్నారు. వీటి ద్వారా వచ్చే ఆదాయంతో గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని ఎంపీ పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతోనే పల్లె ప్రగతి సాధ్యమన్నారు. గ్రామాభివృద్ధిలో సర్పంచులు పోటీ పడాలని ఆయన సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న నిధులు, పంచాయతీ పరిధిలో సమకూరే వనరులను సద్వినియోగం చేసుకున్నప్పుడే సంపూర్ణ అభివృద్ధి సాధ్యమన్నారు. గ్రామానికి ఆధార్ సెంటర్ మంజూరు కావడంతో ప్రజలకు ప్రభుత్వ సేవలు చేరువయ్యాయని పేర్కొన్నారు. గ్రామంలో వంద శాతం భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్లు వేసుకున్నట్లు తెలిపారు. కొన్ని నెలల్లో దోమలు లేని గ్రామంగా చీమల్‌దరి నిలుస్తుందన్నారు. ఇంతటి అభివృద్ధికి కృషి చేసిన సర్పంచ్ నర్సింహారెడ్డి, వార్డు సభ్యులను ఎంపీ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో బీఎస్‌ఎన్‌ఎల్ పీజీఎం శేషాచలం, జీఎం నవీన్‌కుమార్, వైస్ ఎంపీపీ మానస, ఏఎంసీ చైర్మన్ శ్రీకాంత్‌గౌడు, పీఏసీఎస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచులసంఘం అధ్యక్షుడు హరిశంకర్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్ పాల్గొన్నారు.



బీఎస్‌ఎన్‌ఎల్ అధికారులతో ఒప్పందం కుదుర్చుకున్న సర్పంచ్ నర్సింహారెడ్డి



చీమల్‌దరిలో ఉచిత వైఫై సేవలను ప్రారంభిస్తున్న ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆనంద్

ప్రపంచంలోనే ఆదర్శం హరితహారం

- అభివృద్ధి ఘనత కేసీఆర్‌దే
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవిత

మొయినాబాద్‌రూరల్: ప్రపంచంలోనే హరితహారం ఆదర్శంగా నిలిచిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. తోల్‌కట్ట సమీపంలోని స్వామి రామానంద తీర్థ మెమోరియల్ మోడల్ స్కూల్‌లో మంగళవారం ఎమ్మెల్సీ వాణీదేవి ఆధ్వర్యంలో ఔషధ హరితహార కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ఔషధ మొక్కలు నాటారు. అనంతరం కవిత మాట్లాడుతూ.. 2014లో ముఖ్యమంత్రి కేసీఆర్ చిలుకూరు బాలాజీ దేవాలయం నుంచి మొక్కలు నాటి హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. తొమ్మిదేళ్ల పాటు నిరంతరాయంగా కొనసాగిస్తుండడంతో మొక్కలు చెట్లుగా ఎదిగి వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నాయని తెలిపారు. గ్రామాల అభివృద్ధిలో భాగంగా వైకుంఠధామాలు, నర్సరీలు, వన పార్కులు, డంపింగ్ యార్డులు, చెత్త బండి ట్రాక్టర్లు, ఇంటింటికీ నల్లా కనెక్షన్లు ఇవ్వడంతో పాటు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అన్నారు. ఎమ్మెల్సీ వాణీదేవి మాట్లాడుతూ.. పీవీ నర్సింహారావు జ్ఞాపకాలు మరిచిపోలేనివని పేర్కొన్నారు. కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కార్తీక్‌రెడ్డి, జెడ్పీటీసీ శ్రీకాంత్, ఎంపీపీ నక్షత్రంజేవంతు, బీఆర్‌ఎస్ మహిళా అధ్యక్షురాలు స్వప్న, తోల్‌కట్ట సర్పంచ్ శ్రీనివాస్‌ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

వ్యక్తి బలవన్మరణం


ఏసప్ప (ఫైల్)

తాండూరురూరల్: కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వ్యక్తి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ దుర్ఘటన మండల పరిధిలోని జినుగుర్తిలో మంగళవారం చోటు చేసుకుంది. ఎస్‌ఐ మధుసూదన్‌రెడ్డి తెలిపిన ప్రకారం.. గ్రామానికి చెందిన ఏసప్ప(35) వ్యవసాయ కూలీ. ఈయనకు కర్ణాటక రాష్ట్రం చిన్న లింగపల్లికి చెందిన అంజిలమ్మతో రెండో వివాహమయింది. వీరికి ఐదేళ్ల బాలుడు సంతానం. భార్యాభర్తల మధ్య తరుచూ గొడవలు జరుగుతుండడంతో ఆమె తన పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో మనస్థాపం చెందిన ఏసప్ప సోమవారం రాత్రి ఇంట్లో దూలానికి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కేసు దర్యాప్తులో ఉంది.

తప్పిపోయిన వ్యక్తి.. మృతదేహం లభ్యం

ధారూరు: మండలంలోని స్టేషన్‌ధారూరు–దోర్నాల్ గ్రామాల మధ్యన కాగ్నానదిపై నిర్మిస్తున్న అసంపూర్తి వంతెన వద్ద మంగళవారం ఓ వ్యక్తి మృతదేహం లభ్యమైంది. ఈయన్ను పరిగి మండల పరిధిలోని రుకుంపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ సంతోశ్‌కుమార్ తన సిబ్బందితో కలిసి ఘటనాస్థలికి చేరకున్నారు. స్థానికుల సాయంతో కుళ్లిన స్థితిలో ఉన్న శవాన్ని నీటి నుంచి బయటకు తీశారు. మృతదేహం ఒంటిపై బనియన్, పంచె ఉంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రుకుంపల్లికి చెందిన గొల్లె బందయ్య(65) జూలై 15న అంపల్లికి వచ్చినట్లు తెలిసింది. అఆయన ధారూరుకు వెళ్లేందుకు కాగ్నా నదిని దాటబోయి వరద నీటిలో కొట్టుకుపోయినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా మృతుడి కొడుకు తన తండ్రిగా శవమేనని నిర్ధారించాడు. కేసు దర్యాప్తులో ఉంది.

రైలు ఢీకొని యువకుడి మృతి


యువకుడి మృతదేహం

నందిగామ: రైలు ఢీకొని గుర్తుతెలియని యువకుడు(22) మృతి చెందిన సంఘటన నందిగామ శివారులో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ కథనం ప్రకారం వివరాలు.. గుర్తుతెలియని యువకుడి మృతదేహం నందిగామ శివారులోని రిలయన్స్ పెట్రోల్ పంపు వెనకాల రైల్వేట్రాక్ పక్కన పడిఉందని మంగళవారం ఉదయం పోలీసులకు సమాచారం అందింది. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. మృతుడి వయస్సు సుమారు 22 ఏళ్లు ఉంటుందని, రైలు ఢీకొట్టడంతో మృతి చెంది ఉంటాడని అనుమానం వ్యక్తం చేశారు. ఆత్మహత్య చేసుకున్నాడా.. లేక ప్రమాదవశత్తు జరిగిందా అనే విషయం విచారణ అనంతరం తెలుస్తుంది. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని షాద్‌నగర్‌లోని కమ్యూనిటీ ఆస్పత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. వివరాలకు 98480 90426 నంబరును సంప్రదించాలని సూచించారు.

ముగ్గురిపై వీధికుక్క దాడి

కుక్కను చంపేసిన ఎన్కేపల్లి గ్రామస్తులు

మోమిన్‌పేట: ఇంటి ముందు కూర్చున్న వృద్ధుడిని, పక్కనే ఆడుకుంటున్న నాలుగేళ్ల బాలుడిని, ఇంటి వద్ద ఉన్న మహిళను వీధి కుక్క కాటేసింది. ఈ ఘటన మండల పరిధిలోని ఎన్కేపల్లిలో మంగళవారం చోటుచేసుకొంది. గ్రామానికి చెందిన కోష్కె కేశయ్య పొలం నుంచి వచ్చి ఇంటి ముందు కూర్చున్నాడు. అటుగా వచ్చిన ఓ వీధికుక్క ఆయన తొడ భాగంలో కరిచింది. పక్కనే ఆడకుంటున్న కోన నర్సింలు, చారమ్మ దంపతుల కుమారుడు రిశాంత్ నడుము పై భాగంలో పట్టి పీకింది. అదే మార్గంలో వెళ్తూ చాకలి చంద్రమ్మను చేతిని కరిచింది. దీంతో ఆందోళనకు గురైన గ్రామస్తులు కుక్కను వెంబడించి చంపేశారు. బాధితులు మోమిన్‌పేట ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందారు.

ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు


జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్


అవార్డు అందుకుంటున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్


డీఎంహెచ్‌ఓ డాక్టర్ పల్వాన్‌కుమార్


జిల్లా అటవీశాఖ అధికారి జ్ఞానేశ్వర్


డీఈఓ రేణుకాదేవి


ఈడీ బాబుమోజెస్


డీఆర్డీఓ కృష్ణన్


ఆర్డీఓ విజయకుమారి


పీఆర్ ఈఈ శ్రీనివాస్‌రెడ్డి


డీపీఓ తరుణ్‌కుమార్


కోటాజీ


ఎంపీడీఓ సత్తయ్య


దశరథ్


డాక్టర్ ప్రదీప్


జ్ఞానేశ్వర్

అనంతగిరి: జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉత్తమ ఉద్యోగులను గుర్తించారు. వీరికి మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్య్ర దినోత్సవాల్లో అవార్డులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

జిల్లా స్థాయి అధికారులు
వికారాబాద్ ఆర్డీఓ విజయకుమారి, డీపీఓ తరుణ్ కుమార్, డీఆర్డీఓ కృష్ణన్, ఎస్సీ వెల్ఫేర్ జిల్లా అధికారి మల్లేశం, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి కోటాజీ, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, మిషన్ భగీరథ ఈఈ చలమారెడ్డి, జిల్లా ప్లానింగ్ అధికారి నిరంజన్ రావు, డీఈఓ రేణుకాదేవి, ఎస్సీ కార్పొరేషన్ బాబు మోజెస్, కొడంగల్ మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్‌రెడ్డికి ఈ అవార్డులు అందజేశారు. వీరితోపాటుగా కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది ప్రకాశ్, కరుణాకర్గౌ, వర్ధన్ , భాస్కర్, శ్రీశైలం, నవీన్ కుమార్ రెడ్డి, ఫయాజ్, హనుమంతు అవార్డులు అందుకున్నారు.

వికారాబాద్ రెవెన్యూ డివిజన్ పరిధిలో..
భువనేశ్వర్, రాజేందర్‌రెడ్డి, నరసింహారెడ్డి, రాజు, సురేశ్, మోహన్, మహేందర్ బాబు, రుస్తుం, చాంద్ పాషా

తాండూర్ రెవెన్యూ డివిజన్ పరిధిలో..
మోని బాబు, వేణు

ఫారెస్ట్ విభాగంలో
కృష్ణ, ఫరీద్

పంచాయతీ రాజ్ శాఖలో
వి.అనిత, హీరాలాల్, బాలునాయక్, వెంకటయ్య, యాదయ్య, నాగరాజు, శ్రీనివాస్, దయానంద్, శేఖర్, సురేశ్, జహంగీర్, రవీందర్ రెడ్డి, నాగయ్య, చంద్రకళ, రమాదేవి, సిద్దయ్య, ప్రకాశ్, ఆనంద్ రావు

ట్రైబల్ వెల్ఫేర్ శాఖలో..
విక్రమ్ సింగ్, గోవింద్, బాలకృష్ణ, వీరేశం

సివిల్ సప్లై విభాగంలో..
లక్ష్మణ్, వైద్యనాథ్, ఖాజా అసరుద్దీన్

ల్యాండ్ సర్వేలో..
శివకుమార్, ఎండీ గౌస్, రామకృష్ణ

పంచాయతీరాజ్ ఇంజనీరింగ్
జితేందర్, లక్ష్మయ్య, దివ్య నందిని రెడ్డి, రాజేందర్

ఆర్అండ్‌బీ
శ్రీధర్ రెడ్డి, రవికుమార్, ఎ.ఎల్లయ్య, అనంతయ్య, అబ్దుల్

ఐ అండ్ క్యాడ్
సరాజబిన్ ఫాతిమా, సిద్ధార్థ, నాగేశ్వరరావు

బీసీ డెవలప్‌మెంట్ విభాగం
సంగమేశ్వర్, చంద్రశేఖర్, గంగయ్య

ఎస్సీ వెల్ఫేర్ శాఖ
ఉమాపతి, నర్సింహులు, వరలక్ష్మి, రమేశ్

ఎస్సీ కార్పొరేషన్: వెంకటేశం

జైళ్ల శాఖ: విశ్వనాథరావు జయరామ్

ఎక్సైజ్ శాఖ
రాఘవీణ, కోటేశ్వరరావు, శివప్రసాద్, సైదయ్య, రవి కిషోర్, రాజశేఖర్ రెడ్డి, నర్సింలు

వైద్య శాఖ
డాక్టర్ నేహ, మహేశ్, సువర్ణ, శాంతామని, లక్ష్మీ బాలాజీ, ఈశ్వరయ్య, భాస్కరాచారి ఔ

మైనార్టీ విభాగం
మహబూబ్ ఫాతిమా, సుధారాణి

మిషన్ భగీరథ
సుబ్రహ్మణ్యం, సాయినాథ్, శివానంద్, రమేశ్, కె.పద్మ, జోత్స్న, హరీశ్

హార్టికల్చర్
యశోద, వైజయంతి కల్యాణ్, నరసింహారెడ్డి, సల్మాన్ ఖాన్, ఝాన్సీ లక్ష్మీబాయి

వెటర్నరీ
డాక్టర్ టి.ఉష, ఎండి అహ్మద్ అన్వర్, శివకుమార్, రిజియొద్దీన్

ఫైర్ సర్వీస్
నాగార్జున, సయ్యద్ మతీన్, నాగేశ్వర్ రెడ్డి

డీపీఆర్ఓ: జ్ఞానేశ్వర్

డీఆర్డీఏ
వీరయ్య, కిష్టప్ప, పోచయ్య, మెఘావత్ భీమ్లా నాయక్, శెట్టి రవి, గొల్ల వెంకటేశం, వెంకట్ రెడ్డి, సంపత్ కుమార్, కృష్ణయ్య,

ఎన్ఆర్ఈజీఎస్
ఎంపీడీఓ సత్తయ్య, వెంకటేశ్వర్ గౌడ్, డప్పు జ్యోతి, భీమయ్య, శ్రీనివాస్

ఎస్‌బీఎం: రవికిరణ్, రవీందర్ రెడ్డి

డీఎంఎఫ్‌టీ: విజయ్ కుమార్

డీఆర్డీఏ బ్యాంకర్స్
చైతన్య, అనుప్రభ, గిరిజ

ఎస్‌బీఐ ఎల్‌బీఓ
విద్యాధర అరుణ్ కుమార్, సుధా పరిమళ, కృష్ణ ఉదయ్ ప్రతాప్

ఫిషరీస్: ఎంఏ రషీద్, సందయ్య

మెప్మా: రవికుమార్, రవీందర్ రెడ్డి, భాగ్యలక్ష్మి

జెడ్పీపీలో
సుమిత్రమ్మ, కృష్ణారావు, ఆనంద్, శ్రీనివాస్, తైఫా బేగం, రాజు

డీడబ్ల్యూఓ
ప్రియదర్శిని, జహీరుద్దీన్, దశమ్మ, రాధ, పుష్పలత, లక్ష్మి, రాణి, వాణి, శాలిని, అరుణ

పోలీసు శాఖ
సీఐ టి.శ్రీను, విఠల్‌రెడ్డి, గిరి, శ్రీశైలం గౌడ్, శైలజ, రమేశ్, రాజశేఖర్, జయప్రకాశ్, విజయ్ కుమార్, టి.రాజు, శివరాములుగౌడ్, మారుతి, సిద్ధి రాములు, సుహాసిని, సత్తయ్య గౌడ్, రామకృష్ణ, బుచ్చేందర్ రెడ్డి, వెంకటేశ్, మహేందర్, రమేశ్, గణేశ్, యాదోజి, రాఘవేందర్, శ్రీనివాస్ గౌడ్, సాయి రామకృష్ణ, యాదప్ప, శ్రీనివాస్, మిర్జా ఇమ్రాన్ బేగ్, ప్రవీణ్ కుమార్, పూజిత, రమేశ్

వ్యవసాయ శాఖ
స్వరూపారాణి, రాజేశ్వర్ రెడ్డి, వీరస్వామి, నీరజ, కృష్ణారావు, వేణు, శైలజ, మల్లేశ్

డీవైఎస్ఓ
చందర్, సంగయ్య, నారాయణమ్మ, ఆనందం

విద్యాశాఖ: రాంకిషోర్, సుమన్ నాయక్, నర్సింలు

టీఎస్ఈ డబ్ల్యూ: అనంతయ్య

అగ్రికల్చర్ మార్కెటింగ్: లక్ష్మయ్య

ట్రెజరీశాఖ
శ్రీధర్ రెడ్డి, మనోజ్ బాబు, భాగ్యలక్ష్మి, రాజశేఖర్

ఇంటర్ విద్య: మంజుల, బుచ్చయ్య

డీజీడబ్ల్యూఓ: శ్వేత, విక్రమ్

కోఆపరేటివ్: అజ్మత్ పాషా, నాగ శివకుమారి, యాదగిరి

తాండూరు జిల్లా ఆస్పత్రి
డాక్టర్ స్నేహలత, డాక్టర్ శిల్పికారాని, కృష్ణవేణి, సంజీవ్ కుమార్ గౌడ్, అరుణ్ మాథ్యూస్, కె.రాములు, వి.శ్రీను

టీఎస్ ఆర్టీసీ
ఎల్లయ్య, కల్యాణి, శ్రీదేవి, నరసమ్మ, భారతి,

కొడంగల్ మున్సిపల్: సలావుద్దీన్

తాండూరు: టీవీ రంగనాథమ్మ


గ్రామీణాభివృద్ధి శాఖ స్టాల్‌ను పరిశీలిస్తున్న అతిథులు

వృథా నీరు.. సాగుకు

ధారూరు, పెద్దేముల్ మండలాల రైతులకు ఊరట


తూమును పరిశీలిస్తున్న ఇన్‌చార్జి ఎస్ఈ సుందర్, డీఈ భాస్కర్

సాక్షి ఎఫెక్ట్..

ధారూరు: వృథా జలాలను సాగుకు మళ్లించండి అనే శీర్షికతో జూలై 31న సాక్షిలో ప్రచురితమైన వార్తకు సాగునీటి శాఖ స్పందించింది. మంగళవారం జిల్లా ఇరిగేషన్ ఇన్‌చార్జి ఎస్ఈ సుందర్, డీఈ భాస్కర్ సిబ్బందితో కలిసి కోట్‌పల్లి ప్రాజెక్టు తూములను పరిశీలించారు. వానాకాలం సాగునీటి పంటలకై బేబీ కెనాల్, కుడి, ఎడమ కాల్వల్లోకి గ్యాంగ్‌మెన్లతో నీటిని విడుదల చేయించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ఎస్ఈ సుందర్ మాట్లాడుతూ.. వానాకాలం పంటల సాగుకు మొదటి సారి ప్రాజెక్టు నీటిని వదిలామన్నారు. ×సాక్షి× పత్రికలో ప్రచురితమైన వార్త, రైతుల నుంచి పెరిగి డిమాండ్.. మేరకు అలుగు ద్వారా వృథాగా పోతున్న నీటి క్యూసెక్కులను పరిశీలించామన్నారు. అలుగుద్వారా వృథాగా పోతున్న నీటిని కాల్వల్లోకి మళ్లించామని వివరించారు. ధారూరు మండలంలోని నాగసమందర్, అల్లాపూర్, రుద్రారరం, గట్టెపల్లి గ్రామాలతో పాటు పెద్దేముల్ మండలాల రైతులు సాగుచేస్తున్న పంటలకు ఈ నీరందుతుందని ఆయన చెప్పారు.

హైనా దాడిలో గేదె మృతి

కద్లాల్: మండల పరిధిలోని చల్లంపల్లి గ్రామంలో హైనా దాడిలో గేదె మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు.. చల్లంపల్లి గ్రామానికి చెందిన రైతు ప్రవీన్‌యాదవ్ రోజూలాగే సోమవారం సాయంత్రం తన వ్యవసాయ పొలంలో పశువులను కట్టేసి ఇంటికి వచ్చాడు. మంగళవారం ఉదయం పాలు పితికేందుకు పొలం వద్దకు వెళ్లి చూడగా గేదె మృతిచెంది ఉంది. అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. అటవీశాఖ అధికారి హుస్సేన్ చల్లంపల్లికి చేరుకుని.. పొలం పరిసరాల్లో ఆనవాళ్లను గుర్తించి గేదెను చంపింది హైనా అని నిర్ధారించారు. ప్రభుత్వపరంగా సాయం అందిస్తామని ఆయన తెలిపారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బాల్‌రాజ్ రైతును పరామర్శించారు.

'దళిత బంధు'లో సమన్యాయం చేయండి

మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు వెంకటేశం


ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డికి వినతిపత్రం అందిస్తున్న వెంకటేశం

కొడంగల్ రూరల్: దళిత బంధు పథకంలో మాల, మాదిగలకు సమానంగా యూనిట్‌లు కేటాయించాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు ఎం.వెంకటేశం డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం అయన ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఆయన ఎమ్మెల్యేను కలిసి మాలల సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని కోరారు. మొదటి విడతలో మాలలకు తక్కువ యూనిట్లు కేటాయించారని రెండో విడతలో జనాభా దామాషా ప్రకారం ప్రతీ గ్రామంలో రెండు నుంచి మూడు యూనిట్లు కేటాయించాలని విన్నవించారు. నియోజకవర్గ కేంద్రంలో మాలల సంక్షేమ భవన నిర్మాణానికి వెయ్యి గజాల స్థలం కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పవన్‌కుమార్, ఎం.కృష్ణంరాజు, ఎం.యాదయ్య, ఎం.వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం.. ప్రాణదానంతో సమానం


రక్తదానం చేస్తున్న జైశ్రీరామ్ వాకింగ్ గ్రూప్ సభ్యులు

తాండూరు టౌన్: స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జైశ్రీరామ్ వాకింగ్ గ్రూప్ సభ్యులు మంగళవారం రక్తదానం చేశారు. స్థానిక ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి రక్తనిధి కేంద్రంలో 18 మంది సభ్యులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందుబాటులో లేక అనేక మంది మృత్యువాత పడుతున్నారని పేర్కొన్నారు. అలాంటి మరణాలను తగ్గించాలంటే ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని పిలుపు నిచ్చారు.

ఆద్యంతం ఉత్కంఠ


ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి

అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అధికార పార్టీలో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. తాండూరు నియోజకవర్గంలో ఇద్దరు బలమైన నేతలు టికెట్ ఆశిస్తుండడంతో గ్రూపు తగాదాలు సెగలు పుట్టిస్తున్నాయి. వారి మధ్య సఖ్యతకు పార్టీ పెద్దలు నెరిపిన మంత్రాంగం సైతం పనిచేయలేదని నియోజకవర్గ వ్యాప్తంగా చర్చించుకుంటున్నారు.

- తాండూరులో వేడెక్కిన రాజకీయం
- నామినేటెడ్ పదవులకు 'పట్నం' ససేమిరా?
- జంబో జాబితా తర్వాత మారనున్న సమీకరణాలు

తాండూరు: తాండూరు అసెంబ్లీ టికెట్ విషయంలో బీఆర్ఎస్‌లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. సీఎం కేసీఆర్ మరో రెండు రోజుల్లో జంబో జాబితా వెలువరించే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆశావహుల్లో టెన్షన్ పెరుగుతోంది. ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మధ్య పోటీ తీవ్రమైంది. పట్నం మహేందర్‌రెడ్డిని పోటీ నుంచి తప్పించేందుకు యత్నించిన పార్టీ పెద్దలకు నిరాశే మిగిలింది. ఏది ఏమైనా తాను పోటీలో ఉండడం ఖాయమంటూ తన అనుచరులతో చెప్పినట్లు తెలుస్తోంది. సీఎం కేసీఆర్ మరో రెండు రోజుల్లో అసెంబ్లీ అభ్యర్థుల జంబో జాబితా విడుదల చేసే అవకాశాలున్నాయి. జాబితా వెలువడిన తర్వాతే నేతలు తమ భవితవ్యంపై నిర్ణయం తీసుకోనున్నారు.

మూడు దశాబ్దాలుగా..
ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో బలమైన నేతగా ఉన్న పట్నం మహేందర్‌రెడ్డి మూడు దశాబ్దాలుగా రాజకీయాలను శాసిస్తున్నారు. అయితే వచ్చే ఎన్నికలు పట్నం మహేందర్‌రెడ్డికి సంకటంగా మారాయి. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన తాండూరు నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆయనపై విజయం సాధించిన పైలట్ రోహిత్‌రెడ్డి కాంగ్రెస్‌ను వీడి గులాబీ గూటికి చేరారు. నాటి నుంచి అధికార పార్టీలో ఇరు వర్గాలు వేర్వేరుగా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో ప్రస్తుతం తాండూరు టికెట్ ఎవరిని వరిస్తుందోనని చర్చ జోరుగా సాగుతోంది.

ఫలించని బుజ్జగింపులు
సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు పార్టీ నేతలు ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డితో చర్చలు జరిపారు. పోటీ నుంచి తప్పుకుంటే నామినేటెడ్ పదవులు ఇస్తామంటూ హామీలు ఇచ్చారని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. దీన్ని ఆయన సున్నితంగా తిరస్కరించినట్లు తెలుస్తోంది.

బలమైన కేడర్
నియోజకవర్గంలో పట్నం కుటుంబానికి బలమైన కేడర్ ఉంది. వారి కుటుంబం ఎటువైపు ఉంటే అటు వెళ్లేందుకు అనుచరగణమంతా సిద్ధంగా ఉంటుంది. అందుకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014 ఎన్నికల ఫలితాలే నిదర్శనం. ఇప్పటికే మహేందర్‌రెడ్డి గ్రామ, మండల స్థాయి నాయకుల అభిప్రాయాలు సేకరిస్తున్నారు.

పాన్ షాపుల్లో హుక్కా ఫ్లేవర్ల విక్రయం

ఇద్దరి అరెస్ట్



పోలీసుల అదుపులో నిందితులు

హస్తినాపురం: పాన్ షాపులలో నిషేధిత హుక్కా ఫ్లేవర్లను విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన సంఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వనస్థలిపురం ఇన్‌స్పెక్టర్ దేవ జలేంధర్‌రెడ్డి కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. ఎల్‌బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మజీద్‌గల్లీకి చెందిన మహ్మద్ సంయుల్లా షరీఫ్, మహ్మద్ ఇదయాతుల్లా షరీఫ్ నిషేధిత హుక్కా ఫ్లేవర్లను కొనుగోలు చేసి పాన్‌షాపులలో అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో సోమవారం రాత్రి పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి భారీగా హుక్కా ఫ్లేవర్లు, హుక్కా పాట్, హుక్కా స్మోకింగ్ పైపులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

ఆర్టీసీ ఉద్యోగికి సన్మానం

కుల్కచర్ల: పరిగి ఆర్టీసీ డిపోలో విధులు నిర్వహిస్తూ.. ఉత్తమ ఉద్యోగిగా గుర్తింపు పొందటం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆంజనేయులు అన్నారు. మంగళవారం స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్టీసీలో ఉత్తమ గ్రామ కోఆర్డినేటర్‌గా ముజాహిద్‌పూర్ గ్రామానికి చెందిన చంద్రయ్య రాణించడం పట్ల గ్రామస్తులు మంగళవారం సన్మానించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ చంద్రభూపాల్, నాయకులు బాలకృష్ణ, కృష్ణయ్య, నర్సింహులు, సోమలింగం, బాస్కర్, మొహిన్, పులింగ చిన్న వెంకటేష్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.


చంద్రయ్యను సన్మానిస్తున్న నాయకులు

సెకండ్ ఏఎన్ఎంలపై వివక్ష తగదు

కాంట్రాక్టు ఏఎన్ఎంల జిల్లా ఉపాధ్యక్షురాలు వెంకటమ్మ


తాండూరు టౌన్: సమ్మె చేస్తున్న ఏఎన్ఎంలు

తాండూరు టౌన్: వైద్యారోగ్య శాఖలో పని చేస్తున్న సెకండ్ ఏఎన్ఎంల సమ్మె కొనసాగుతోంది. మంగళవారం తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో పట్టణంలోని జిల్లా ప్రభుత్వాసుపత్రి ఆవరణలో సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా కాంట్రాక్టు ఏఎన్ఎంల జిల్లా ఉపాధ్యక్షురాలు వెంకటమ్మ, తాండూరు డివిజన్ అధ్యక్షురాలు శాంత, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఏళ్ల తరబడిగా విధులు నిర్వర్తిస్తున్న కాంట్రాక్టు ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయకుండా, 1,520 పోస్టులకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే నోటిఫికేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారుఏ. ఇటీవల ప్రభుత్వం మెడికల్ ఆఫీసర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు, మేల్ హెల్త్ అసిస్టెంట్లను రెగ్యులరైజ్ చేసి.. ఏఎన్ఎంలపై వివక్ష చూపుతున్నారన్నారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్‌ను పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ సమ్మెలో తాండూరు డివిజన్ ఉపాధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, ప్రధాన కార్యదర్శి సుమలత, కోశాధికారి భారతి, ప్రచార కార్యదర్శి పుష్ప, నిర్మల, మల్లమ్మ, కవిత, రోజా, వెంకటమ్మ, మహదేవి పాల్గొన్నారు.

రెగ్యులరైజ్ చేసే వరకు పోరాటం
పరిగి: కాంట్రాక్టు ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగిస్తామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రామకృష్ణ అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. నోటిఫికేషన్ రద్దు చేసి సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు రజియా, చంద్రకళ, పుష్ప, స్వర్ణలత, సలీమా, జంగమ్మ తదితరులు పాల్గొన్నారు.